
సాక్షి
గుంటూరు
బుధవారం । 10 । జనవరి । 2024



గోదాదేవికి పుష్పాభిషేకం

తెనాలిటౌన్: పట్టణంలోని జయప్రకాష్‌నగర్‌లో వేంకటేశ్వరస్వామి, గోదాదేవికి మంగళవారం కోటిపూలతో పుష్పాభిషేకం నిర్వహించారు.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం మంగళవారం 522.60 అడుగుల వద్ద ఉంది. కుడి కాలువకు 5,088 క్యూసెక్కులు విడుదలవుతోంది.

సీఏ ఫలితాల్లో భానుప్రవీణ్‌తేజకు 31వ ర్యాంకు

ఫిరంగిపురం: గుంటూరు జిల్లా గుండాలపాడు గ్రామానికి చెందిన కొల్లి భాను ప్రవీణ్ తేజ మంగళవారం ప్రకటించిన ఆలిండియా సీఏ ఫైనల్ పరీక్షల్లో 31వ ర్యాంకు సాధించాడు. వైఎస్సార్ సీపీ నాయకుడు కొల్లి వీరవసంత రావు, గీతాంజలి కుమారుడు.



న్యూస్‌రీల్

విజయకీలాద్రిని దర్శించిన ఏపీ హైకోర్టు న్యాయమూర్తి



తాడేపల్లిరూరల్: గుంటూరు జిల్లా సీతానగరం విజయకీలాద్రి దివ్య క్షేత్రాన్ని మంగళవారం ఏపీ హైకోర్టు న్యాయమూర్తి వి.శ్రీనివాస్ దంపతులు దర్శించుకున్నారు. వారి రాకను పురస్కరించుకుని జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నిర్వాహకులు పురాణం వెంకటాచార్యులు, ఆలయ పండితులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీనివాస్ దంపతులు గోదాదేవిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం జస్టిస్ వి.శ్రీనివాస్ దంపతులను జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నిర్వాహకులు పురాణం వెంకటాచార్యులు సత్కరించారు.

పోస్టర్ ఆవిష్కరణ



సాక్షి,అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం రూ. 400 కోట్లతో ఎంతో ప్రతిష్టాత్మకంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్మృతి వనం స్టాట్యూ ప్రారంభోత్సవం సందర్భంగా లక్షలాదిగా విజయవాడ తరలి రావాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ నాయకులు నేషనల్ దళిత జేఏసీ చైర్మన్ పెరికె వరప్రసాదరావు ఆధ్వర్యంలో ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా పోస్టర్‌ను ఆవిష్కరించారు. మంగళవారం ఈ కార్యక్రమంలో తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో జరిగింది. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ నాయకులు బోదాల శ్రీనివాసరావు, నలకుర్తి రమేష్ మాల మహానాడు అధ్యక్షుడు నత్తా యానారాజు తదితరులు పాల్గొన్నారు.

మహిళల విజయగాథలతో షీరోస్ పుస్తకావిష్కరణ



షీరోస్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మంగాదేవి, విద్యాసాగర్ తదితరులు

గుంటూరు ఎడ్యుకేషన్ : భారతదేశంలో వివిధ రంగాల్లోని ప్రముఖ మహిళల విజయగాథలతో కూడిన షీరోస్ పుస్తకాన్ని శ్రీ వేంకటేశ్వర బాలకుటీర్ వ్యవస్థాపకురాలు డాక్టర్ ఎన్. మంగాదేవి, వీవీఐటీ చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ ఆవిష్కరించారు. మంగళవారం గుంటూరు రూరల్ చేతన ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా ఎన్నారై డాక్టర్ జాస్తి శివరామకృష్ణ ఆలోచనలతో మొదలైన షీరోస్ పుస్తకంలోని చిత్రాల రూపకల్పనను మాస్టర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ చేసిన బాబు దుండ్రపెల్లి పూర్తి చేశారు. ప్రపంచంలో ప్రసిద్ధులైన పురుషులను హీరోస్ అని పిలుచుకుంటుండగా, ప్రముఖ మహిళలు సాధించిన విజయాలతో కూడిన పుస్తకాన్ని తీసుకురావాలనే ఆలోచన నుంచి షీరోస్ రూపుదిద్దుకుంది. పుస్తకావిష్కరణ కార్యక్రమంలో 15 పాఠశాలలకు చెందిన 256 మంది బాలికలు షీరోస్‌గా సమాజంలో విభిన్న రంగాలకు చెందిన మహిళల వస్త్రధారణతో ఆకట్టుకున్నారు. తెలుగు గిజుభాయ్‌గా ప్రసిద్ధులైన విద్యావేత్త డాక్టర్ సీఏ ప్రసాద్, బాలకుటీర్ సీఏవో దుర్గా రఘురామ్, వీవీఐటీ-వీవా డైరెక్టర్ కె. శ్రీనివాసరావు, మరుద్వతి, జయశ్రీ పాల్గొన్నారు.

యార్డుకు 76,495 బస్తాల మిర్చి

కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు మంగళవారం 76,495 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ-నామ్ విధానం ద్వారా 73,895 బస్తాలు అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నంబర్-5, 273, 341, 4884, సూపర్-10 రకాల మిర్చి సగటు ధర రూ.9,000 నుంచి రూ.21,000 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.8,000 నుంచి 22,000 వరకు లభించింది. ఏసీ కామన్ రకం క్వింటాలుకు రూ.10,000 నుంచి రూ.20,000 వరకు పలికింది. ఏసీ ప్రత్యేక రకాల మిర్చికి రూ.9,500 నుంచి 22,000 వరకు లభించింది. తాలు రకం మిర్చికి రూ.5,000 నుంచి రూ.13,000 వరకు ధర పలికింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 40,355 బస్తాల మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఇన్‌చార్జి కార్యదర్శి కె.శ్రీనివాసరావు తెలిపారు.

నిజమైన వారసుడు జగనన్న

- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని
- అంబేద్కర్ స్మృతి వనం ప్రారంభోత్సవం సందర్భంగా గుంటూరులో సన్నాహక సభ
- ఎస్సీ సబ్‌ప్లాన్ కింద రూ.86వేల కోట్లు
- ఎస్సీ కుటుంబాలకు ఆరోగ్యశ్రీ కింద రూ.1287 కోట్ల ఖర్చు
- 11.8 లక్షల మంది ఎస్సీలకు పింఛన్లు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి విడదల రజిని, జీడీసీసీ బ్యాంకు చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు, మిర్చి యార్డు చైర్మన్ రాజనారాయణ తదితరులు

నెహ్రూనగర్(గుంటూరుఈస్ట్): దేశంలో సామాజిక న్యాయం కోసం ఆనాడు అంబేడ్కర్ కృషి చేస్తే.. నేడు ఆయనకు నిజమైన వారసుడిగా జగనన్న బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేస్తున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పేర్కొన్నారు. చంద్రమౌళినగర్‌లోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో మంగళవారం అంబేడ్కర్ స్మృతి వనం ప్రారంభోత్సవ సన్నాహక సభ నిర్వహించారు. మంత్రి రజిని మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ప్రాధాన్యతను ఇస్తూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమ్మిళిత పాలన, సామాజిక న్యాయం సాధన దిశగా పరిపాలన కొనసాగించారని పేర్కొన్నారు. సమ సమాజ స్థాపన కోసం అంబేడ్కర్ చేసిన కృషిని భావితరాలు ఎప్పటికీ గుర్తుంచుకోవాలనే ఉద్దేశంతో జగనన్న విజయవాడలో ఏకంగా రూ.404 కోట్లతో అంబేడ్కర్ స్మృతివనాన్ని నిర్మించారన్నారు. ఈనెల 19వ తేదీన స్మృతి వనాన్ని ప్రారంభించుకోబోతున్నామని చెప్పారు. పశ్చిమ నియోజకవర్గం నుంచి పెద్దఎత్తున కార్యకర్తలు తరలివెళ్లి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో మన వంతు పాత్రను పోషించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ కింద నాలుగేళ్లలో ఏకంగా రూ.86వేల కోట్లు ఖర్చు చేసిన ప్రభుత్వం తమదేనన్నారు. అమ్మ ఒడి పథకం ద్వారా ఏకంగా 8.8 లక్షల ఎస్సీ తల్లులకు రూ.4వేల కోట్లు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశామన్నారు. నాణ్యమైన ఆరోగ్యం కోసం 4.2 లక్షల ఎస్సీలకు ఇప్పటివరకు రూ.1287 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. ఎస్సీ వ్యవస్థాపకుల ఎంఎస్ఎంఈ యూనిట్ల పునరుద్ధరణకు రూ.346 కోట్లు జగనన్న ఇచ్చారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 11.8 లక్షల మంది ఎస్సీలకు సామాజిక భద్రతా పింఛన్ కింద ఇప్పటివరకు ప్రభుత్వం రూ.11,133 కోట్లు ఖర్చు చేసిందని పేర్కొన్నారు. అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తున్న ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని కొనియాడారు. మిర్చి యార్డు చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ మాట్లాడుతూ కులం, మతం అనేది చూడకుండా సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అందిస్తున్న నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిశీలకుడు రాతంశెట్టి సీతారామాంజనేయులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మొదటి రోజు నుంచే కృషి చేస్తున్నారని తెలిపారు. అనంతరం అంబేడ్కర్ స్మృతి వనం ప్రారంభోత్సవ పోస్టర్లు ఆవిష్కరించారు. పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బత్తుల దేవానంద్, పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కృష్ణమోహనరావు, టీచర్స్ సెల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, కార్పొరేటర్లు సంతోష్, రాజలత, బోడపాటి ఉషారాణి, గురవయ్య, యోగేశ్వరరావు, క్లస్టర్ ఇన్‌చార్జి నూనె ఉమామహేశ్వరరెడ్డి, మహిళా విభాగం నగర అధ్యక్షురాలు గనిక ఝాన్సీ, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు జగన్

- రాష్ట్ర మంత్రి విడదల రజిని
- ప్రజాసంకల్ప పాదయాత్ర ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా సంబరాలు



వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి విడదల రజిని

నెహ్రూనగర్: ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు వైఎస్ జగన్ మాత్రమేనని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సంకల్ప పాదయాత్ర పూర్తయి మంగళవారంతో ఐదేళ్లు గడిచిన సందర్భంగా చంద్రమౌళినగర్‌లోని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం వేడుకలు నిర్వహించారు. మంత్రి రజిని పార్టీ కార్యకర్తలతో కలసి కేక్ కట్ చేశారు. మంత్రి రజిని మాట్లాడుతూ ప్రజల్లో ఉండటమే రాజకీయం అని నమ్మిన వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. పాదయాత్రలో ప్రజల కష్టాలను కళ్లారా చూసి మేనిఫెస్టో రూపొందించారని చెప్పారు. ఇప్పటివరకు 98 శాతానికిపైగా హామీలు అమలు చేసిన నాయకుడు జగనన్న అని తెలిపారు. ప్రజలకు మంచి చేశారు కాబట్టే ధైర్యంగా మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లగలుగుతున్నారని, గడపగడపకూ మన ప్రభుత్వం లాంటి కార్యక్రమాలు చేయగలుగుతున్నారని అన్నారు. జగనన్న జీవితం తెరిచిన పుస్తకం అని చెప్పారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అంటేనే దేశంలోనే ఒక గొప్ప విలక్షణమైన పార్టీగా జగనన్న నిలబెట్టారని పేర్కొన్నారు. ఇదంతా పాదయాత్ర వల్లనే సాధ్యమైందని వివరించారు. వచ్చే ఎన్నికల్లో అన్ని పార్టీలు పొత్తు పెట్టుకుని వచ్చి, జగనన్నను ఓడించాలని చూస్తున్నారని... ప్రజల ఆశీస్సులు జగనన్నకు మాత్రమే ఉన్నాయని చెప్పారు. అనంతరం దివంగత నేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ పరిశీలకుడు రాతంశెట్టి సీతారామాంజనేయులు, గుంటూరు మార్కెట్ యార్డు చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు పోలూరి వెంకటరెడ్డి, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, డివిజన్ పార్టీ అధ్యక్షులు, పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు.

ఆర్థిక, సామాజిక అభివృద్ధే ధ్యేయంగా ప్రణాళికలు

– జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా



మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, పక్కన జెడ్పీ సీఈవో మోహన్‌రావు

గుంటూరుఎడ్యుకేషన్: గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక, సామాజిక అభివృద్ధే ధ్యేయంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఉమ్మడి గుంటూరు జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా పేర్కొన్నారు. మంగళవారం జెడ్పీ సమావేశ మందిరంలో పంచాయతీరాజ్-గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పీపుల్స్ ప్లాన్ క్యాంపెయిన్-2023-24పై గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని ఎంపీడీవోలు, పంచాయతీ శాఖాధికారులకు శిక్షణ కల్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న హెనీ క్రిస్టినా మాట్లాడుతూ మహాత్మాగాంధీ ఆశించిన గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని, గ్రామ సచివాలయాల ద్వారా గ్రామస్థాయిలో పరిపాలన వ్యవస్థ ప్రజలకు అందుబాటులోకి వచ్చిందన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243సీ ప్రకారం స్థానిక సంస్థలకు అధికారాలను కల్పించడంలో భాగంగా గ్రామాల్లో ఆర్థిక, సామాజిక న్యాయాన్ని ప్రజలకు అందించే విధంగా పంచాయతీరాజ్ వ్యవస్థల్లో ప్రతి యేటా ప్రజా ప్రణాళిక ఉద్యమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా గ్రామ, మండల, జిల్లాస్థాయి అభివృద్ధి ప్రణాళికలను 2024-25 సంవత్సరానికి తయారు చేసేందుకు ఉద్దేశించిన జిల్లాస్థాయి శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పంచాయతీరాజ్ చట్టాన్ని అనుసరించి, 11వ షెడ్యూల్‌లోని 29 అంశాల ప్రాతిపదికన లక్ష్య నిర్దేశనం దిశగా ప్రణాళికలను తయారు చేసుకుని, ప్రజలందరు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందడంతోపాటు గ్రామాలు అభివృద్ధి సాధించే విధంగా ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు. జెడ్పీ సీఈవో జె.మోహన్‌రావు మాట్లాడుతూ ప్రజా ప్రణాళిక ఉద్యమాన్ని అన్ని శాఖల వారీగా రాజ్యాంగాన్ని అనుసరించి అన్ని అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ, మార్గదర్శకాల ప్రకారం ప్రణాళికలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఫెలిసిటేటర్, ఫ్రంట్ లైన్ వర్కర్స్ నియామకం, పంచాయతీ ప్రొఫైల్ అప్‌డేట్, గ్రామసభ షెడ్యూలింగ్, ఫంక్షనల్ కమిటీల ఏర్పాటు, బాల, మహిళా సభ నిర్వహణ ద్వారా నిబంధనలు అనుసరించి, ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు. సమావేశంలో గుంటూరు, పల్నాడు జిల్లాల పంచాయతీ అధికారులు కె. శ్రీదేవి, భాస్కర్‌రెడ్డి, ఎస్.నిరంజన్, కె.అనురాధ, ఈవోఆర్డీలు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఎంపీడీవోలు, జెడ్పీ అకౌంట్స్ అధికారి శ్రీనివాసరావు, ఏవోలు, ఏఈలు, ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఆశీనులైన సినీ హీరో మహేష్‌బాబు, హీరోయిన్ శ్రీలీల, దర్శకుడు త్రివిక్రమ్

అంగరంగ వైభవం

- కోలాహలంగా 'గుంటూరు కారం' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్
- వేల సంఖ్యలో తరలివచ్చిన అభిమాన జనం
- అందచందాలతో ఆకట్టుకున్న హీరోయిన్ శ్రీలీల

హారిక హాసిన్ బ్యానర్ పై నిర్మించిన గుంటూరు కారం సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ పంక్షన్ పెదకాకాని సమీపంలోని నంబూరు అడ్డరోడ్డు వద్ద మంగళవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. అభిమానులు వేలాదిగా తరలివచ్చారు.

– పెదకాకాని



చిత్ర హీరోయిన్ శ్రీలీలతో సంగీత దర్శకుడు తమన్ ఆట..పాట



వేదికపై తమన్‌తో గొంతు కలిపిన కోరస్ బృందం

14 నుంచి ఇంద్రకీలాద్రిపై సంక్రాంతి సంబరాలు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం ఇంద్రకీలాద్రిపై 14వ తేదీ ఆదివారం నుంచి సంక్రాంతి సంబరాలను నిర్వహించేందుకు దేవస్థానం ఏర్పాట్లు చేస్తోంది. మూడు రోజులపాటు నిర్వహించే సంక్రాంతి సంబరాలలో తొలి రోజైన ఆదివారం తెల్లవారుజామున 5 గంటలకు చిన్న రాజగోపురం వద్ద భోగి మంటలు వేయనున్నారు. అనంతరం హరిదాసుల సంకీర్తనలు, బసవన్నల విన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తారు. మల్లికార్జున మహా మండపం 7వ అంతస్తు వద్ద బొమ్మల కొలువు ప్రదర్శన ఏర్పాటు చేస్తారు. సాయంత్రం రాజగోపురం ఎదుట కళావేదికపై గొబ్బెమ్మల ఏర్పాటు చేయడంతో పాటు చిన్నారులకు భోగి పండ్లు పోసే కార్యక్రమాన్ని దేవస్థానం నిర్వహిస్తోంది. సంక్రాంతి సంబరాలను పురస్కరించుకుని అమ్మవారి ప్రధాన ఆలయంతో పాటు ఉపాలయాలు, రాజగోపురం, ఇతర దేవాలయాలకు ప్రత్యేక పూల అలంకరణ చేయనున్నారు. ఆలయ ప్రాంగణంలో రంగవల్లులను తీర్చిదిద్ది, తెలుగుతనం ఉట్టి పడేలా కార్యక్రమాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

రేపటి నుంచి రాష్ట్రస్థాయి నాటిక పోటీలు

యద్దనపూడి: ఎన్టీఆర్ కళాపరిషత్ ఆధ్వర్యాన ఈనెల 11 నుంచి 15వ తేదీ వరకు ద్వితీయ ఉభయ తెలుగు రాష్ట్రాల నాటికల పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గుదే పాండు రంగారావు తెలిపారు. మంగళవారం సాయత్రం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. గ్రామస్తుల సహాయ సహకారాలతో మండలంలోని అనంతవరం గ్రామంలో పోటీలు ఐదురోజులపాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటిరోజు తొలి నాటికగా శార్వాణి ఫైన్ ఆర్ట్స్ బోరువంక వారి కొత్త పరిమళం, గంగోత్రి పెద్ద కాకాని వారిచే ఆస్తికలు, మైత్రి కళానిలయం విజయవాడ వారి బంధం, 12వ తేదీ మిత్ర క్రియేషన్స్ హైదరాబాద్ వారి కన్నీటి కథ, కళాంజలి హైదరాబాద్ వారిచే రైతేరాజు, అరవింద ఆర్ట్స్ తాడేపల్లి వారిచే జరుగుతున్న కథ, 13వ తేదీ తెలుగు కళాసమితి విశాఖపట్నం వారిచే నిశ్శబ్దమా నీ ఖరీదెంత, ఉషోదయ కళానికేతన్ కట్రపాడు వారిచే ప్రక్షాళన, సుకతి క్రియేషన్ చిలకలూరిపేట మిణుగురు వెలుగులు, 14వ తేదీ న్యూస్టార్ మోడరన్ థియేటర్ ఆర్ట్స్ విజయవాడ వారి కపిరాజు, రసఝరి పొన్నూరు వారిచే కాపలా, శ్రీకారం రోటరీ కళాపరిషత్ మార్టూరు వారిచే రైతుభారతం, 15వ తేదీ అభినయ ఆర్ట్స్ గుంటూరు వారిచే ఇంద్రప్రస్థం, చైతన్య కళాభారతి కరీంనగర్ వారిచే స్వప్నం రాల్చిన అమృతం, వెలగలేరు థియేటర్ ఆర్ట్స్ వెలగలేరు వారిచే రాత ప్రదర్శన జరుగుతుందన్నారు. తొలిరోజు ముఖ్య అతిథులుగా ఎన్టీఆర్ కళాపరిషత్ ఒంగోలు అధ్యక్షుడు ఈదర హరిబాబు, నాటకరంగ పరిశోధకుడు మన్నే శ్రీనివాసరావు, సినీనటులు రఘుబాబు పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో జీ తారకరామారావు, నిమ్మల సాంబశివరావు, జయరామకృష్ణ తదతరులు పాల్గొన్నారు.



నెమలి దేవస్థానం ఆదాయం రూ. 18.29 లక్షలు

నెమలి(గంపలగూడెం): ఉమ్మడి కృష్ణాజిల్లాలో ప్రసిద్ధిగాంచిన గంపలగూడెం మండలం నెమలి వేణుగోపాలస్వామి ఆలయంలో గడచిన మూడు నెలల్లో భక్తులు హుండీల్లో సమర్పించిన కానుకలను మంగళవారం లెక్కించారు. గన్నవరం ఇన్‌స్పెక్టర్ సుధాకర్ పర్యవేక్షణలో లెక్కింపు కొనసాగింది. గత ఏడాది సెప్టెంబర్ 30వ తేదీ నుంచి ఈ సంవత్సరం జనవరి 9వ తేదీ వరకు భక్తులు హుండీల్లో వేసిన కానుకలను లెక్కించగా రూ. 18,29,675 నగదు, 8 గ్రాముల బంగారం, 810 గ్రాముల వెండి వచ్చినట్లు తెలిపారు. ఆలయ సిబ్బంది, సత్యసాయి సేవా సమితి సభ్యులు, స్థానిక స్టేట్ బ్యాంక్ శాఖ సిబ్బంది లెక్కింపులో పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఈనెలలో ఓటర్ల జాబితా



గుంటూరు వెస్ట్: స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024లో భాగంగా ఈనెలలో ఫైనల్ ఓటర్ల జాబితా విడుదల కానుందని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి తెలిపారు. మంగళవారం విజయవాడలోని ఓ హోటల్‌లో కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్‌తోపాటు, జిల్లా ఎస్పీ ఆరీఫ్ హఫీజ్ పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి వారం అధికారులు, ప్రజాప్రతినిధులతో ఓటర్ల జాబితా మార్పులు, చేర్పులు, ఫిర్యాదుల పరిష్కారం తదితర అంశాలపై సమీక్ష నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే ఇంటింటి సర్వే, ఎమోగ్రాఫిక్ సిమిలారిటీ, స్వీప్ కార్యక్రమాల నిర్వహణ విజయవంతంగా కొనసాగిస్తున్నామని చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.

ముగిసిన జిల్లా స్థాయి తైక్వాండో పోటీలు

తాడేపల్లిరూరల్: మంగళగిరిలోని ఆత్మకూరు తైక్వాండో అసోసియేషన్ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి తైక్వాండో పోటీలు మంగళవారం ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, వైఎస్సార్ సీపీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి గంజి చిరంజీవి, బీసీ సంక్షేమ సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ హాజరయ్యారు. సబ్ జూనియర్ విభాగంలో బంగారు పతకాలు సాధించిన ధానిష్ హుస్సేన్, ఉజ్వలను, సిల్వర్ మెడల్స్ సాధించిన జ్ఞాన తేజస్వి, హ్రాతి హాసిని, భరద్వాజ్, నిహాస్, కేతన్, శ్రీనివాస్‌లను, జూనియర్ పీవి విభాగంలో బంగారు పతకాలు సాధించిన వినోద్‌పాల్, అబ్దుల్ రెహమాన్, గీతికలను అభినందించి బహుమతులు ప్రదానం చేశారు. జిల్లా టోర్నమెంట్‌లో బంగారు పతకాలు సాధించిన సబ్ జూనియర్ బాయ్స్ అండ్ గరల్స్‌కు ఈనెల 20,21 తేదీల్లో నంద్యాలలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలలో పాల్గొంటారని గుంటూరు జిల్లా సెక్రటరీ పి.సుబ్బారావు తెలిపారు.

రోడ్డు పక్కనే చుక్కల దుప్పి

ప్రమాదంలో మృతిచెందినట్లు ప్రాథమిక నిర్ధారణ

తాడేపల్లిరూరల్: మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని నిడమర్రు శిబిరం మధ్య రోడ్డు పక్కనే మంగళవారం ఒక దుప్పి మృతిచెందినట్లు స్థానికులు గుర్తించారు. పోలీసుల ద్వారా సమాచారం అందుకున్న ఫారెస్ట్ డెప్యూటీ రేంజర్ అధికారి పొన్నవాడ గిరి బాబు, ఘటనా స్థలానికి వచ్చి చనిపోయిన దుప్పిని పరిశీలించారు. దుప్పి శరీర భాగాలు విడివిడిగా ఉండడంతో వెంటనే పశువైద్యులు డాక్టర్ శ్రీనివాసరావును పిలిపించి అక్కడే పోస్టుమార్టం నిర్వహించారు. ఈ సందర్భంగా డెప్యూటీ రేంజర్ పొన్నవాడ గిరిబాబు మాట్లాడుతూ ఎక్కడో ఫారెస్ట్ ఏరియాలో నుంచి తప్పిపోయి చుక్కల దుప్పి ఇటు వచ్చిందని, ఏదో గుర్తుతెలియని వాహనం గుద్దడం వల్ల ఆ దుప్పి రోడ్డుపై ఆ వాహనం ఈడ్చు కెళ్లిందని వివరించారు. ఆ సమయంలో దుప్పి ఒకవైపు చర్మం మొత్తం చుట్టుకుపోయి శరీర భాగాలు బయటపడి మృతి చెందిందని అనుమానిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎవరైనా చర్మం కోసం దుప్పిని చంపి ఉంటే, దుప్పి శరీరంపై మట్టి ఉండదని పోస్టుమార్టం నిర్వహించి డాక్టర్ల నివేదిక వచ్చిన తరువాత పూర్తి వివరాలు తెలియజేస్తామని చెప్పారు. ఫారెస్ట్ గార్డ్ రవికుమార్, వలంటీర్ రమేష్, రహంతుల్లా పాల్గొన్నారు.

తండ్రిని కొట్టి.. రోడ్డున పడేసిన తనయుడు!

'మనం ఏ అర్ధరాత్రో / అపరాత్రో ఉద్యోగాలు చేసి ఇంటికి వస్తే అమ్మ చెప్పే మాట 'ఓరే నాన్న అన్నం తిని పడుకోరా' అని. ఇక మనం ఎంత ఉన్నతోద్యోగం చేస్తూ.. అధికంగా డబ్బులు సంపాదిస్తున్నా, నాన్న ఎప్పుడైనా ఫోన్ చేసి యోగక్షేమాలు అడుగుతూ చివరగా అడిగే మాట 'డబ్బులు ఏమైనా పంపమంటావురా నాన్న' అనీ! అలాంటి ఇంటి పెద్దలను పూజించాల్సిన ఓ ప్రబుద్ధుడు తండ్రికి ప్రభుత్వం అందించే పింఛన్ డబ్బులు మీద కన్నేశాడు. వాటికోసం ఆయనపైనే భౌతికంగా దాడి చేసి గాయపరిచాడు. చివరకు పోలీసులు ప్రవేశం చేసి ఆ పుత్రరత్నానికి తగిన బుద్ధి చెప్పారు. తాడేపల్లి ఈ ఘటన మంగళవారం చోటుచేసుకుంది.

- తాడేపల్లిలో పింఛను లాక్కుని.. కన్నతండ్రిని చావబాదిన వైనం
- ఆపై సొమ్మసిల్లడంతో రోడ్డుపై పడవేసిన పుత్రరత్నం!
- పోలీసులకు సమాచారమిచ్చిన స్థానికులు
- వృద్ధుడిని వైద్యచికిత్స నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలింపు


నిస్సహాయ స్థితిలో పడి ఉన్న చిన్న మల్లయ్య

తాడేపల్లిరూరల్: కన్నకొడుకు మానవత్వం మరిచాడు. తండ్రి వద్ద ఉన్న పెన్షన్ డబ్బులు లాక్కుని, కొట్టడంతో సొమ్మసిల్లిపోయిన తండ్రిని కనికరం లేకుండా వీధిల్లోకి లాగి పడవేసిన సంఘటన మంగళవారం కార్పొరేషన్ పరిధిలోని తాడేపల్లి పట్టణం బ్రహ్మానందపురంలో చోటుచేసుకుంది. సేకరించిన సమాచారం ప్రకారం బ్రహ్మానందపురంలో నివాసముండే 85 సంవత్సరాల వయస్సు ఉన్న తాడిపల్ల చిన్నమల్లయ్యకు గత మూడు రోజుల క్రితం వలంటీర్ పింఛన్ అందజేశాడు. నడవలేని మల్లయ్య ఆ డబ్బులను జాగ్రత్తగా ఉంచుకోగా, ఆ డబ్బులు కావాలంటూ కన్నకొడుకు లూర్దురాజు తండ్రిని చితకబాదాడు. ఆ దెబ్బలకు చినమల్లయ్య తాళలేక ఉన్న డబ్బులను జేబులోంచి తీస్తుండగా మరోసారి తన్నాడు. సదరు డబ్బులు లాక్కుని వెళుతూ.. మళ్లీ కాలుతో ఎగిరెగిరి తన్నడంతో వృద్ధుడు సొమ్మసిల్లిపోయాడు. దీంతో ఇంట్లో నుంచి బయటకు లాక్కొచ్చి రోడ్డుపై పడవేశాడు. స్థానికంగా వున్న కొంత మంది మహిళలు లూర్దును అలా తండ్రిని కొడతావేంటని ప్రశ్నించగా వారిని సైతం కొట్టడానికి వెళ్లడంతో ఆందోళనతో సదరు మహిళలు అక్కడి నుంచి పరారయ్యారు. స్థానికంగా ఉన్న వారు కొంతమంది వరుసగా తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌కు ఫోన్ చేయడంతో పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చిన తరువాత కూడా లూర్దు తండ్రిని నోటికి వచ్చినట్లు బూతులు తిడుతూ పోలీసులకు ఎవరు సమాచారం ఇచ్చారంటూ రోడ్డుపై కేకలు పెట్టాడు. పోలీసులు తమదైన శైలిలో లూర్దుకు బుద్ధి చెప్పి గాయపడిన ఆ వృద్ధుడి దగ్గరకు వెళ్లి బయటకు నెట్టివేసిన కన్నకొడుకుతోనే బట్టలు మార్పించి 108లో విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లూర్దును పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లి మరోసారి కౌన్సెలింగ్ నిర్వహించారు. అయితే మల్లయ్య పరిస్థితి బాగోకపోవడంతో లూర్దును విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి అతనితోనే తండ్రికి సేవలు చేయిస్తున్నారు. పోలీసులు వెంటనే స్పందించి కన్న కొడుకుతోనే సేవలు చేయించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

'మీ గుండె పదిలం' కార్యక్రమానికి అనూహ్య స్పందన


యాంజియోగ్రామ్‌కు సిద్ధమైన వారితో అంబటి మురళీకృష్ణ

కొరిటిపాడు: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి స్ఫూర్తితో బజరంగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బజరంగ్ సంక్షేమ సంగమం కార్యక్రమంలో భాగంగా జనవరి 7న పొన్నూరు మండలం బ్రాహ్మణ కోడూరు గ్రామంలో ఏర్పాటు చేసిన మీ గుండె పదిలం శిబిరంలో గుండె సంబంధిత వైద్య శిబిరంలో యాంజియోగ్రామ్ పరీక్ష అవసరమైన 30 మందిలో మొదటి విడతగా 16 మంది శాఖమూరి జయమ్మ, షేక్ అబ్దుల్లా, పొన్నూరు లాలు, కనపర్తి మోషె, సొపాటి మరియమ్మ, దేవరపల్లి దానియేలు, తరణి తిరుమలరావు, పొన్నూరు మహాబి, కర్రు కృష్ణ, కర్రు త్యాగయ్య, పఠాన్ హబీబూన్, సొపాటి రాగమ్మ, కోడూరు పద్మావతి, మన్నవ సరోజని, పెరవలి చంద్రశేఖరావు, పరిశ పూర్ణచంద్ర రావులను ప్రత్యేక బస్సు ద్వారా విజయవాడ మెడ్‌స్టార్ ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు బజరంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ తెలిపారు. యాంజియోగ్రామ్ చేయించుకునేందుకు వచ్చిన 16 మందిని ఆయన పరామర్శించారు. శస్త్రచికిత్స, స్టంట్లకు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జగన్నామ సంక్షేమ సంవత్సరంలో భాగంగా మీ గుండె పదిలం నినాదంతో చేపట్టిన వైద్య శిబిరాలు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయన్నారు. గుండె సంబంధిత వ్యాధిగ్రస్తులకు డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం వర్తింపచేస్తూ సకాలంలో వైద్య సహాయం అందజేసేలా సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని మరిన్ని గ్రామాల్లో ఏర్పాటు చేస్తామన్నారు. బజరంగ్ బృందం బ్రాహ్మణకోడూరు గ్రామం నుంచి ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసి ఆసుపత్రికి తీసుకెళ్లి పరీక్షలు చేయించి, చికిత్సలకు పంపడం జరుగుతోందన్నారు.

ప్రతిష్టాత్మక ఇండస్ ఫుడ్ ఈవెంట్‌లో తెనాలి డబుల్‌హార్స్


ఇండస్ ఫుడ్ ఈవెంట్‌లో డబుల్‌హార్స్ స్టాల్

తెనాలి: ఆహార పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న తెనాలి డబుల్‌హార్స్ గ్రూప్ న్యూఢిల్లీలో జరుగుతున్న ప్రతిష్టాత్మక 'ఇండస్ ఫుడ్' ఈవెంట్‌లో పాల్గొనటం విశేషం. ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (టీపీసీఐ) ఆధ్వర్యంలో ఈనెల 8,9,10 తేదీల్లో జరుగుతోంది. ఆహార రంగంలో పరిశ్రమ యజమానులు, ఆవిష్కర్తలు, వాటాదారులను ఒకచోట చేర్చి, తాజా ఉత్పత్తులు, సాంకేతికతలు, పోకడలను ప్రదర్శించేందుకు టీపీసీఐ ఇండస్ ఫుడ్స్‌తో ఒక వేదికను కల్పించింది. ఇందులో తమ అధిక నాణ్యత కలిగిన ఉత్పత్తులను ప్రదర్శించటం, నిపుణులతో పరస్పర చర్చలతో ఈవెంట్ లక్ష్యం నెరవేరేందుకు దోహదపడుతున్నట్టు తెనాలి డబుల్ హార్స్ అధినేత మునగాల మోహన్‌శ్యాంప్రసాద్ వెల్లడించారు. ఇండస్ ఫుడ్స్‌లో మా భాగస్వామ్యం అభివృద్ధి చెందుతున్న ఆహార రంగంలో పరిశ్రమలను పెంపొందించటం, కొత్త అవకాశాలను అన్వేషించటం, ముందంజలో ఉండటంలో మా అంకితభావానికి అనుగుణంగా ఉంటుందని వివరించారు.

హత్య కేసులో నిందితుడు ఆత్మహత్య

పిడుగురాళ్ల: మహిళలను హత్య చేసిన నిందితుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. పట్టణ ఎస్ఐ పఠాన్ రబ్బానీ ఖాన్ తెలిపిన వివరాల మేరకు... మండలంలోని పాతగణేశునిపాడు గ్రామంలో వివాహేతర సంబంధం కారణంగా వజ్రగిరి పాపులమ్మ అలియాస్ జ్యోతిని పాతగణేశునిపాడు గ్రామానికి చెందిన ధీకొండ కిరణ్‌కుమార్ రోకలి బండతో కొట్టి చంపాడు. ఈ క్రమంలో కిరణ్ కుమార్ (35) పురుగు మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేశాడు. బంధువులు హుటాహుటిన గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు.

ఈవెంట్‌లో గుంటూరు అభిమానం ఘాటెక్కింది

- నంబూరులో నిర్వాహకుల వైఫల్యం
- భారీగా తరలివచ్చిన అభిమానులు
- తొక్కిసలాట.. లాఠీచార్జ్
- గాయపడ్డ పాతగుంటూరు ఎస్ఐ


గుంటూరు కారం చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో లాఠీచార్జ్ చేస్తున్న పోలీసులు

పట్నంబజారు: సినీ హీరో మహేష్‌బాబు నటించిన గుంటూరు కారం సినిమా ప్రీ ఈవెంట్ రిలీజ్ కార్యక్రమంలో తొక్కిసలాట చోటు చేసుకుంది. నిర్వాహకుల వైఫల్యంతో తొక్కిసలాటకు దారి తీసింది. గుంటూరు జిల్లా నంబూరు క్రాస్‌రోడ్డులో మంగళవారం గుంటూరు కారం సినిమా ప్రీ ఈవెంట్ రిలీజ్‌కు సంబంధించి మహేష్‌బాబు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. మధ్యాహ్నం 2 గంటల నుంచే భారీగా అభిమానులు నంబూరులోని ఈవెంట్ ప్రాంగణానికి పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. పాస్‌ల పంపిణీకంటే పరిమితికి మించి పెద్ద ఎత్తున అభిమానులు తరలి రావడంతో నిర్వాహకులు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడంలో వైఫల్యం చెందారు. సాయంత్రం సమయంలో తొక్కిసలాట చోటు చేసుకుంది. అభిమానులు బారికేడ్లు నెట్టివేసి స్టేజీ వద్దకు వచ్చే ప్రయత్నం చేయడంతో ప్రాంగణమంతా కిక్కిరిసిపోవడంతో తోపులాట జరిగింది. అక్కడే ఉన్న పోలీసు సిబ్బంది అభిమానులను నియంత్రించే ప్రయత్నం చేయడంతో స్వల్ప లాఠీచార్జీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. తోపులాట నేపథ్యంలో పాతగుంటూరు పోలీసు స్టేషన్ ఎస్సై వెంకట్రావుకు గాయాలయ్యాయి. కాలుపై బారికేడ్‌పడి తీవ్రగాయాలు కావడంతో గుంటూరులోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పాస్‌లు వేల సంఖ్యలో ఇవ్వడం, అభిమానులు అంతకంటే ఎక్కువ మంది రావడంతో పరిస్థితి ఏర్పడినట్లు అభిమానులు చెబుతున్నారు.

ఏర్పాట్లు సరిగా చేయపోవడంతో మహేష్‌బాబు అభిమానులు నిర్వాహకులపై మండి పడుతున్నారు. ఒకదశలో పలువురు అభిమానులు ఒత్తిడికి గురయ్యారు. ఎస్సై వెంకట్రావుతోపాటు, మరో యువకుడికి గాయాలు అవడంతో ప్రైవేటు ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. ఇదిలా ఉంటే ఆ ప్రదేశంలో రేకుల షెడ్డు ఒక్కసారిగా కూలిపోవడంతో 20 మందికి స్వల్పగాయాలయ్యాయి. మొత్తం మీద గుంటూరు కారం సినిమా ఈవెంట్ మాత్రం అభిమానులకు మాత్రం చెప్పలేనంత ఘాటు మిగిల్చింది.


సంఘటనా స్థలంలో గాయపడ్డ పాతగుంటూరు ఎస్ఐ వెంకట్రావు

అక్రమ మద్యంపై అప్రమత్తంగా ఉండాలి

సెబ్ అడిషనల్ ఎస్పీ మొగిలి వెంకటేశ్వరరావు


వివరాలను వెల్లడిస్తున్న సెబ్ అడిషనల్ ఎస్పీ ఎం. వెంకటేశ్వరరావు

ప్రత్తిపాడు: అక్రమ మద్యంపై అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సెబ్ అడిషనల్ ఎస్పీ మొగిలి వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషనులో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అక్రమ మద్యం కేసుల వివరాలను వెల్లడించారు. వట్టిచెరుకూరు, చేబ్రోలు మండలాల్లో అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయన్న సమాచారం సెబ్ ఉన్నతాధికారులకు అందింది. దీంతో ఈ నెల 8వ తేదీన స్పెషల్ టీంలు ఆయా మండలాల్లో మెరుపుదాడులు నిర్వహించాయన్నారు. వట్టిచెరుకూరు మండలం కొర్నెపాడు మద్యం విక్రయిస్తున్న శివానందను అరెస్టు చేసి అతని నుండి 55 మద్యం సీసాలు, చేబ్రోలు మండలం వీరనాయకునిపాలెంలో శ్రీనివాసరావును అరెస్టు చేసి అతని నుండి 10 సీసాలను సెబ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ఈమేరకు వారిపై కేసులు నమోదు చేసి కోర్టుకు హాజరుపరిచామన్నారు. గ్రామాల్లో ఎవ్వరయినా అక్రమంగా మద్యాన్ని విక్రయిస్తే సహించేది లేదన్నారు. త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో సెబ్ టీంలు మరింత యాక్టివ్‌గా పని చేయనున్నాయని వివరించారు. ప్రత్యేక టీంలు ఇకపై గ్రామాల్లో తిరుగుతాయని చెప్పారు. అక్రమ మద్యం విక్రయాలపై తమకు సమాచారం అందించాలని కోరారు. సమావేశంలో సెబ్ ఎస్ఐ గీత, సిబ్బంది పాల్గొన్నారు.





అట్రాసిటీ కేసుపై డీఎస్పీ విచారణ

యడవూరు(వేమూరు): ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై రేపల్లె డీఎస్పీ టి.మురళీకృష్ణ మంగళవారం విచారణ చేపట్టారు. ఆయన అందించిన వివరాలు.. అమృతలూరు మండలం యడవూరు దళితవాడకు చెందిన కనగాల సురేష్ పొలం కౌలుకు చేస్తున్నాడు. కౌలు పొలంలో నుంచి వరి కోత యంత్రాన్ని తీసుకెళ్లేందుకు అదే గ్రామానికి చెందిన కుర్రా రమేష్, కుమారులు ప్రయత్నించారు. దీంతో సురేష్ అడ్డగించాడు. దీంతో ఆగ్రహించిన రమేష్, కుమారులు దాడి చేశారు. గాయపడిన సురేష్‌ను 108లో తెనాలి ప్రభుత్వం వైద్యశాలకు తరలించారు. దాడి చేసి, కులం పేరుతో దూషించినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు గ్రామంలో సాక్షులను విచారించి కేసు నమోదు చేశారు.

యూనియన్ బ్యాంక్ Union Bank of India

బృందావన్ గార్డెన్స్ బ్రాంచి (13591)

3-28-24/7, గ్రౌండ్ ఫ్లోర్, ... బృందావన్ గార్డెన్స్, గుంటూరు - 522006. ఫోన్: 0863-2218383.

e-mail: ubin0813591@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన. [illegible] ... రూ.16,77,664.47 పై. ... ది.25-01-2024న ... [illegible]

రుణగ్రహీత(లు)/ సహ-పూచీదారు(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు) : రుణగ్రహీత/ తనఖాదారు : శ్రీ శనగ గుణశేఖర్ రెడ్డి తండ్రి: తేజా రెడ్డి, హెచ్.నెం. 8-19/1-427, 6వ లైను, జయలక్ష్మి ఆటోమొబైల్స్ వెనుకవైపు, అరుంధతి నగర్, కొత్తపేట, గుంటూరు-522001. సహ అభ్యర్థి : శ్రీ శనగ తేజారెడ్డి, తండ్రి : గాలిరెడ్డి, హెచ్.నెం. 8-19/1-427, 6వ లైను, జయలక్ష్మి ఆటోమొబైల్స్ వెనుకవైపు, అరుంధతి నగర్, కొత్తపేట, గుంటూరు-522001.

[illegible]

రిజర్వు ధర : రూ. 25,75,800/- ధరావత్తు సొమ్ము : రూ. 2,58,000/- బిడ్ పెంపుదల : రూ. 25,000/-

[illegible]

జగనన్న ఆరోగ్య సురక్షలో మెరుగైన వైద్యం అందాలి


శిబిరంలో ప్రజలతో మాట్లాడుతున్న వైద్య అధికారిణి డాక్టర్ విజయలక్ష్మి

గుంటూరు మెడికల్: జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి చాంబర్‌లో మంగళవారం ప్రోగ్రాం ఆఫీసర్ల సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. కె.విజయలక్ష్మి పాల్గొన్నారు. డాక్టర్ విజయలక్ష్మి జిల్లాలో ఉన్న 31 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 47 పట్టణ ఆరోగ్య కేంద్రాల ప్రోగ్రాం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని రకాల ఆరోగ్య కార్యక్రమాల్లో లక్ష్యాలను సాధించి, జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉండేలా చేయాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష-2 లో భాగంగా ఏర్పాటు చేసే వైద్య శిబిరాలను విజయవంతంగా నిర్వహించాలన్నారు. శిబిరంలో నాణ్యమైన వైద్య సేవలు పేద ప్రజలకు అందించాలని సూచించారు. డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డులను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందజేయాలన్నారు. ఆండ్రాయిడ్ ఫోన్లో ఆరోగ్యశ్రీ యాప్ ఇన్‌స్టాల్ చేసి, వైద్య శిబిరాల స్థలం మారిన వెంటనే సమాచారం రాష్ట్ర అధికారులకు తెలియజేయాలన్నారు. వైద్యశిబిరాల వద్ద ఎన్సీడీ సర్వే ప్రాధాన్యతను తెలిపారు. కార్యక్రమంలో జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి డి. శ్రీనివాసులు, ఎన్‌సీడీ ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ అమర్తలూరి శ్రావణ్ బాబు, డీపీఎంఓ డాక్టర్ చుక్కా రత్నమన్మోహన్, డీఐఓ డాక్టర్ కె.వి. సుబ్బరాజు, డెప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ అన్నపూర్ణ, జిల్లా మలేరియా అధికారి సుబ్బరాయన్, డెమో ఎ.జయప్రసాద్, డెప్యూటీ డెమో ఎస్.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నిపుణులతో వైద్యసేవలు

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక నిపుణులైన వైద్యులు పల్లె ప్రజలకు అందుబాటులో తీసుకు వచ్చి వారికి మెరుగైన వైద్య సేవలు పల్లెలోనే అందించాలని ప్రభుత్వ లక్ష్యమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.జయలక్ష్మి అన్నారు. పొన్నెకల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని లాం గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని డీఎంహెచ్ఓ డాక్టర్ కె.విజయలక్ష్మి సందర్శించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ వైద్య సేవలను వినియోగించుకోవాలన్నారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి కంటి అద్దాలు, రోగులకు మందులు అందించారు.

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

PLOT FOR SALE

■ రాజధాని అమరావతి సమీపంలో తాడికొండ అడ్డ రోడ్డు దగ్గర CRDA అనుమతి కలిగిన కొత్త వెంచర్‌లో ప్లాట్స్ కలవు. సంప్ర।। 9848342563

■ బాపట్ల 140 ఎ।। బీచ్ రిసార్ట్స్ వెంచర్ గజం 12 వేలు, గుంటూరు 5వేలు నుండి, కాజ 12 వేలు, కంతేరు 7 వేలు, తాడికొండ 8 వేలు, HYD 8 వేలు నుండి, మేడవరమెట్ల 180 ఎ।। మెగా గేటెడ్ గజం 6 వేలు ✆ 93904 51999

SERVICES

BUSINESS OFFER

■ ట్రేడింగ్ సెక్టార్‌లో పెట్టుబడి పెట్టండి వారం వారం మంచి ఆదాయం పొందండి లేదా ట్రేడింగ్ నేర్చుకోండి మంచి ఆదాయం సంపాదించుకోండి. 9398072799

■ వ్యాపార అవకాశం. కేవలం స్వల్ప పెట్టుబడితో నెలకు అధిక ఆదాయం వచ్చే మార్గం. నరసరావుపేట పట్టణంలో ITC ఉత్పత్తులను చిన్న, చిన్న కిరణా/ పాన్‌షాపులకు పంపిణీ చేయుటకు ఉత్సాహవంతులైన వ్యక్తులు కావలెను. వివరములకు సెల్: 98493 21096

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299

■ బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 88024 89999

■ బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొన బడును. (స్పాట్ క్యాష్) ✆ 945 945 3338

WANTED

■ ఫుడ్ ఇండస్ట్రీలో పనిచేయుటకు మహిళా సిబ్బంది కావలెను. T: 9 AM-7PM, జీ: 7000/- కొత్తపేట, గుంటూరు. సంప్ర: 7396440110

■ M/F టెలికాలర్స్, సూపర్‌వైజర్స్, సిస్టమ్ ఆపరేటింగ్, మార్కెటింగ్, డెలివరీ ఎగ్జిక్యూటివ్స్, రిసెప్షనిస్ట్, లేడీ HR రిక్రూటర్స్, సెక్యూరిటీ గార్డ్స్, హౌస్‌కీపింగ్. ✆ 6305756663, 9398707374

■ ప్రముఖ సంస్థ నందు మార్కెటింగ్ చేయుటకు యువతీ యువకులు (స్త్రీ/పు) కావలెను. జీతం:10000-25000, అర్హత: 7th-10th, P/F. Cont: 9908686363

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైమ్ మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/ పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్స్ కలవు. వివరాలకు- మీ పేరు, అడ్రస్ వాట్సాప్ చేయగలరు. 70328 56389

■ గుంటూరు, తెనాలి, రేపల్లె, బాపట్ల, చీరాల, చిలకలూరిపేట, నర్సరావుపేట, సత్తెనపల్లి బ్యాంకులలో పనిచేయుటకు యువతీ/యువకులు కావలెను. Qul: 7th-PG, Sal: 18,000-35000. Cont: 9030740757

■ Vedam Old Age Home Guntur వంట చేయుటకు వంట మనిషి కావలెను. వృద్ధులకు సేవ చేయుటకు వర్కర్స్ కావలెను. ✆ 7780791297, 6302483842

■ Wanted Male Computer Operator and Administrative Assistants Qualification: Inter/ Degree, Age 23 plus, Salary: 12000/- to 14000/- with Food and Accomidation. Place of Work, Guntur. Ph: 89784 80435

■ Wanted Male Vice Principals Qualification Any Degree/ B.Tech/ P.G, Age: 30 to 45, Must be Married, 5 years Experience in Education or Any Other Sector, Salary upto: 30000/- Place of work Guntur. Master Minds. Contact: 92487 33312

■ గుంటూరు Bustand ఎదురు Office నందు లేడీ టెలికాలర్స్ కావలెను. Qul: 10th-Degree, Salary: 8000 to 9000, Time: 9.00 AM to 6.00 PM. Ph: 9989398775

■ LTD కంపెనీల్లో రిసెప్షనిస్ట్, కం।।ఆపరేటర్స్, టెలికాలర్స్, అకౌంటెంట్స్, సూ।।వైజర్స్, ఆఫీస్ అసిస్టెంట్స్, ఆఫీస్‌బాయ్స్, హెల్పర్స్, Q: 10th-PG, జీ:10-25 వేలు. సంప్ర: 79939 76590

■ గుంటూరు భరత్‌పేటలో రోజు 3గం।। క్రైస్తవ వి జ్ఞాపన ప్రార్థన చేయగల స్త్రీ/పు లోకల్ వారు కావలెను. CNG + పెట్రోలు కారు(2021) అమ్మబడును. క్రైస్తవ సంబంధాల కొరకు. 7989721270

■ పూజిత హోంకేర్: పేషంట్లు, బేబికేర్, ఇంటి/ వంట పనిచేయుటకు స్త్రీలు, పురుషులు, కేర్ టేకర్స్ కావలెను. రూం+భోజనం ఫ్రీ, జీతం: 15-20వేలు ఫోన్ : 8801821210

■ బార్ & రెస్టారెంట్లో F/T, P/T పనిచేయుటకు వెయిటర్లు, సప్లయర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు కావలెను. రూం+భోజన వసతి కలదు: 9573271161, 8143198968

■ గుంటూరు హోమ్‌హెల్త్‌కేర్‌సర్వీసెస్. శ్రీ మంతుల ఇళ్ళలో పేషెంట్స్‌ను చూసుకొనుటకు ఆడ,మగ స్టాఫ్ కావలెను. జీ:15000/- to 25,000/- ఫ్రీ ఫుడ్ +రూమ్. 9010998160, 8121273465

■ కావలెను. Physical Education Teacher (P.E.T) మరియు డ్రైవర్స్ కావలెను. (హెవీ/లైట్) సంప్ర।। Montessori E.M School, GNT. Ph: 8121400100

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజ్ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్/ఫుల్ టైమ్‌గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. 91777 36926

■ గుంటూరు ప్రముఖ టూ వీలర్ ఫైనాన్స్ కంపెని మంగళగిరి, తెనాలి, పొన్నూరు, సత్తెనపల్లి, నరసరావుపేట, అమరావతి బ్రాంచ్‌ల యందు పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత:డిగ్రీ, వయస్సు:28లోపు ✆ 8978855399

■ Wanted Sales executives for NEXA Car shoroom in Guntur. Experience/ Fresher in Sales can apply. 91007 87054

■ బాలాజీ గ్రూపు, (AP, న్యూ ఢిల్లీ No.1) శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. భో+వ.జీ: 15-21 వేలు, ఏజెంట్లకు 5వేలు కమీషన్ ✆ 9542047788, 6301063500

■ రామకృష్ణ గ్రూపు, (AP, న్యూ ఢిల్లీ No.1) శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. భో+వ.జీ: 15-21 వేలు, ఏజెంట్లకు 5వేలు కమీషన్ ✆ 6301053690, 8247500883

■ అన్ని మండలాల్లో అగ్రికల్చర్ ఫీల్డ్ వర్క్ కొరకు ఫీల్డ్ స్టాఫ్-2 (జీతం : 15 వేలు+ఇన్సెంటివ్ 1500) & జిల్లా ఇంచార్జ్‌లు - 2 (జీతం : 18 వేలు + ఇన్సెంటివ్ 2 వేలు), సెల్ : 95428 97959.

■ హరేకృష్ణ హోంకేర్ విజయవాడ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 16k. Ph: 9640648899/ 9640528899

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్ రూ. 475/- మాత్రమే (4 లైన్లు)
ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం
ఈ పేజీలో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
7075167541
7075167663

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని వ్యక్తిగతంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.